## మహిళలు ఆర్థిక ప్రగతిని సాధించాలి



మహిళలకు సర్టిఫికెట్లు అందజేస్తున్న ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

తుర్కయాంజాల్, ఏప్రిల్ 12: మహిళలు స్వయం ఉపాధి పొంది ఆర్థిక ప్రగతిని సాధించాలని ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. మున్సిపాలిటీ పరిధి మునగనూర్‌లో మాజీ కౌన్సిలర్ వేముల స్వాతి అమరేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో 200 మంది మహిళలకు ఉచిత టైలరింగ్, బ్యూటిషియన్ శిక్షణను అందజేశారు. వారికి శనివారం ఎమ్మెల్యే సర్టిఫికెట్లు, కుట్టు మిషన్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు స్వయం ఉపాధి పొంది ఆర్థిక ప్రగతిని సాధించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు యాదిరెడ్డి, బలవంత రెడ్డి, అమరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.



షాద్‌గనర్ మున్సిపాలిటీలోని గోదాసమేత లక్ష్మీవేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం గోదాసమేత లక్ష్మీవేంకటేశ్వరస్వామి రథోత్సవాన్ని కన్నుల పండువగా జరిగింది. రథోత్సవంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే నర్సింహులు పాల్గొని పూజలు చేశారు. అదే విధంగా వేడుకల్లో ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

- షాద్‌నగర్‌టౌన్, ఏప్రిల్ 12

## ఉపాధి కూలీలకు వసతులు కల్పించాలి



కొందుర్గు, ఏప్రిల్ 12: ఎర్రటి ఎండలో ఉపాధి పనులు చేస్తున్న కూలీలకు మౌలిక వసతులు కల్పించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనూనాయక్ డిమాండ్ చేశారు. శనివారం మండల పరిధిలోని వెంకిర్యాల గ్రామంలో ఉపాధి పనులు చేస్తున్న కూలీలతో ఆయన మాట్లాడారు. టెంట్ల సౌకర్యం, మంచినీరు, అత్యవసర మెడికల్ కిట్టు, పనిముట్లు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. అదే విధంగా కొలతలతో సంబంధం లేకుండా రోజువారి కూలీ రూ.300 నుంచి 800లకు పెంచాలన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసాలో భాగంగా భూమి లేని వారికి రూ.1200 చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మల్లేశ్, నర్సింహులు, యాదమ్మ, పద్మమ్మ, స్వరూప, చంద్రకాంత్, శ్రీను, శివ, ఆంజనేయులు, కృష్ణయ్య పాల్గొన్నారు.

## డప్పుల పంపిణీ



ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 12 : మండల పరిధిలోని ఉప్పరిగూడ గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం భవనం వద్ద ఉప్పరిగూడ ఎమ్మార్పీఎస్ నాయకులతో కలిసి వీఆర్ వన్ ఫౌండేషన్ ఛైర్మన్ వెంకటేశ్వర్ రెడ్డి ఇబ్రహీంపట్నం నియోజకవర్గ బీజేపీ క్రమశిక్షణ కమిటీ సభ్యుడు ప్రతాప్ సమక్షంలో డప్పు కళాకారులకు డప్పులు అందజేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ జేఏసీ ఛైర్మన్ భాస్కర్, మాజీ సర్పంచ్ కృష్ణ, కృష్ణ, ఎమ్మార్పీఎస్ నాయకులు మల్లేశ్, మహేందర్, చంద్రపాల్, వెంకటేశ్, అరుణ్‌కుమార్, యాదగిరి, నర్సింహ, రఘు, విజయ్, రాములు పాల్గొన్నారు.



చేవెళ్ల పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ నగర్ కాలనీలోని కందవాడ మాణిక్యం ఇంట్లో వారి కుటుంబ సభ్యులతో కలిసి ఎమ్మెల్యే కాలె యాదయ్య శనివారం ప్రభుత్వం ద్వారా పంపిణీ చేసిన సన్నబియ్యంతో భోజనం చేశారు. ఆయన వెంట చేవెళ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్యగౌడ్, వైస్ చైర్మన్ రాములు, చేవెళ్ల మాజీ జడ్పీటీసీ కృష్ణారెడ్డి, మాజీ మాజీ సర్పంచ్‌లు ఆగిరెడ్డి, భీమయ్య, పీఏసీఎస్ చైర్మన్లు వెంకట్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ రాములు, చేవెళ్ల గ్రామ మాజీ సర్పంచ్ యాదయ్య ఉన్నారు.

- చేవెళ్లటౌన్, ఏప్రిల్ 12:

## అలరించిన భరతనాట్య నృత్య ప్రదర్శనలు

కొండాపూర్, ఏప్రిల్ 12:వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా మాదాపూర్‌లోని శిల్పారామంలో పలువురు నృత్యకారుల భరతనాట్య నృత్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. ప్రదర్శనలో భాగంగా బెంగళూరు నుంచి విచ్చేసిన ప్రముఖ భరతనాట్య కళాకారిణి రమ్య శ్రీనివాస బ్రోచేవారు ఎవరో కీర్తనం, వర్ణం, జానూరీ తిల్లాన అంశాలను ప్రదర్శించిన తీరు ఆద్యంతం ఆకట్టుకుంది. అనంతరం నాట్యధార స్కూల్ ఆఫ్ డ్యాన్స్ గురువర్యులు హరిణి శిష్య బృందం వరవీణా, అంఘికం భువనం, పుష్పాంజలి, కేరళ నృత్యం, జతిస్వరం, అంశాలను అక్షర, ధ్రితి, సంవేద్య, ఆధ్య, శాన్వి, సరయు, శ్రీప్రేక్ష, శ్రీనిక, ఆరుషి, ఆరాధ్య, వైష్ణవి, ప్రగతిలు ప్రదర్శించి మెప్పించారు.



నృత్య ప్రదర్శనలిస్తున్న కళాకారులు

## మద్యం బాటిళ్లు పట్టివేత

మాడ్గుల, ఏప్రిల్12: మండల పరిధిలో అవురుపల్లి, నల్లవారిపల్లి గ్రామంలో పోలీసులు కిరాణ దుకాణాల్లో శనివారం దాడులు నిర్వహించారు. ఎలాంటి అనుమతులు లేకుండా మద్యం అమ్ముతున్న నల్లవారిపల్లి గ్రామానికి చెందిన ఓ దుకాణంలో 12 బీర్లు, 2 ఐబీ బాటిళ్లు, అదేవిధంగా అవురుపల్లి గ్రామానికి చెందిన మరో దుకాణంలో 18 బీర్లు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు సీఐ వేణుగోపాల్‌రావు వివరించారు. అనుమతులు లేకుండా మద్యం అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ తెలిపారు.



# చెత్తమయంగా వీరన్న చెరువు

కంపుకొడుతున్న పరిసరాలు

చెత్త, వ్యర్థాలను తొలగించాలని ప్రజల వేడుకోలు

చేవెళ్ల రూరల్, ఏప్రిల్ 12 : శంకర్‌పల్లి మండల పరిధి కొండకల్ గ్రామంలో ఉన్న వీరన్న చెరువు చెత్త, వ్యర్థాలతో నిండి అపరిశుభ్రంగా మారింది. దీంతో పరిసరాలు దుర్గంధభరితంగా మారడంతో అటు వెళ్లాలంటేనే గ్రామస్తులు జంకుతున్నారు.

**చెత్త, వ్యర్థాలతో మురికి కూపంగా..**

గతంలో ఈ చెరువు పరిశుభ్రంగా ఉండేది. ఈ నీటిని గ్రామస్తులు తమ అవసరాల కోసం వాడేవారు. ప్రస్తుతం చెత్త, వ్యర్థాలు వేయడంతో మురికి కూపంగా తయారైంది.

**పట్టించుకోని అధికారులు..**

ఈ విషయమై సంబంధిత అధికారులకు పలుమార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదని గ్రామస్తులు వాపోతున్నారు. గ్రామస్తుల ఆరోగ్యంపై అధికారులకు శ్రద్ధ లేదని మండిపడుతున్నారు. ఇప్పటికైనా స్పందించి సమస్య పరిష్కరించాలని కోరుతున్నారు.

## వనజీవి రామయ్యకు ఘన నివాళి



కడ్తాల్ : ఎర్త్ సెంటర్‌లో మొక్కను నాటి రామయ్యకు నివాళులర్పిస్తున్న సీజీఆర్ వ్యవస్థాపకుడు లక్ష్మారెడ్డి

కడ్తాల్, ఏప్రిల్ 12: పద్మశ్రీ వనజీవి రామయ్య మృతి ప్రపంచ ప్రకృతికి తీరని లోటని కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవెల్యూషన్ వ్యవస్థాపకుడు లక్ష్మారెడ్డి అన్నారు. రామయ్య మృతి పట్ల శనివారం మండల పరిధిలోని ఎర్త్ సెంటర్‌లో సీజీఆర్ ఆధ్వర్యంలో సంస్థ వ్యవస్థాపకుడు, ప్రతినిధులు సంతాపం ప్రకటించారు. ఈ సందర్భంగా సీజీఆర్ సభ్యులు ఎర్త్ సెంటర్ ఆవరణలో మొక్కను నాటి రామయ్యకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణే ప్రాణంగా... రామయ్య తన జీవితాన్ని ప్రకృతికి అంకితం చేశారని పేర్కొన్నారు. కార్యక్రమంలో పర్యావరణవేత్త తులసిరావు, త్రిపుర ఇండియన్ ఫారెస్ట్ ఆఫీసర్ ప్రసాద్‌రావు, ఎర్త్ లీడర్ జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

**రామయ్య మృతి బాధాకరం**

ఆదిబట్ల : పద్మ శ్రీ వనజీవి రామయ్య మృతి తీరని లోటని ఆదిబట్ల మున్సిపల్ కమిషనర్ బాలకృష్ణ అన్నారు. శనివారం ఆయన ఖమ్మం మేయర్ నీరజతో కలిసి పద్మశ్రీ వనజీవి రామయ్య స్వగ్రామం ఖమ్మంరూరల్ మండలం, రెడ్డిపల్లి గ్రామంలో రామయ్య మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.

## నేడు బీఆర్‌ఎస్ ముఖ్యకార్యకర్తల సమావేశం

కడ్తాల్, ఏప్రిల్ 12: మండల కేంద్రంలో ఆదివారం నియోజకవర్గ స్థాయి ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహిస్తున్నట్లు కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వరంగల్‌లో ఈ నెల 27న నిర్వహించనున్న బీఆర్‌ఎస్ పార్టీ రజతోత్సవ సభకు తరలివెళ్లే ఏర్పాట్ల గురించి చర్చించనున్నట్లు ఆయన తెలిపారు. ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు ప్రారంభమయ్యే కార్యకర్తల సమావేశానికి... ఆమనగల్లు, కడ్తాల్, తలకొండపల్లి, మాడ్గుల్ మండలాల నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరు కావాలని ఆయన కోరారు.

## సీఐగా గంగాధర్ బాధ్యతలు స్వీకరణ



కడ్తాల్, ఏప్రిల్ 12: కడ్తాల్ సీఐగా చందా గంగాధర్ శనివారం పోలీస్‌స్టేషన్‌లో బాధ్యతలు స్వీకరించారు. కడ్తాల్ సీఐగా విధులు నిర్వహిస్తున్న శివప్రసాద్ బదిలీపై సైబర్ క్రైమ్ గచ్చిబౌలి వెళ్లగా, ఆయన స్థానంలో శామీర్‌పేట్ డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్‌గా (సీఐ) విధులు నిర్వహించిన కడ్తాల్ మండలానికి వచ్చారు. అదే విధంగా బదిలీపై వెళ్తున్న శివప్రసాద్‌ను డీసీసీబీ డైరెక్టర్ వెంకటేశ్‌గుప్తాతో పాటు పలువురు నాయకులు కలిసి శాలువాతో సన్మానించారు.

## నేడు భీమ్‌దీక్ష ముగింపు సభ

మాడ్గుల, ఏప్రిల్12: నేడు తలకొండపల్లి మండలంలో జరిగే భీమ్‌దీక్ష ముగింపు సభను జయప్రదం చేయాలని మాడ్గుల బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఏమిరెడ్డి జైపాల్‌రెడ్డి ప్రజలను కోరారు. మండలం నుంచి భారీ ఎత్తున ప్రజలు తరలిరావాలని ఆయన కోరారు. సభకు బీఆర్‌ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్, మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, బీఆర్‌ఎస్ ముఖ్యనాయకులు హాజరవుతున్నట్లు వారు తెలిపారు.

## మాడ్గులకు ప్రత్యేక నిధులు ఇవ్వండి

మాడ్గుల: మాడ్గుల మండలానికి పలు అభివృద్ధి పనులకు ప్రత్యేక నిధులు ఇవ్వలంటూ శనివారం సీఎం రేవంత్ రెడ్డిని హైద్రాబాద్‌లోని ఆయన నివాసంలో మండలంలోని కొల్కులపల్లి గ్రామానికి చెందిన ఏఎంసీ మాజీ చైర్మన్ బట్టు కిషన్ రెడ్డి మర్యాదపూర్వంగా కలసి, ఘనంగా సత్కరించారు. మండలంలోని నేలకొన్న పలు సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్లినట్లు ఆయన తెలిపారు.

## కబ్జాయత్నాన్ని అడ్డుకున్న అధికారులు

మొయినాబాద్, ఏప్రిల్12 : తోలుకట్టా రెవెన్యూలోని సర్వే నంబర్143లో ఉన్న భూమిలో శనివారం కొందరు ప్రీకాస్ట్ వాల్ నిర్మాణం చేపడుతుండగా గ్రామస్తులు రెవెన్యూ అధికారులకు సమాచారం అందించారు. వెంటనే ఆర్ఐ రాజేష్, రెవెన్యూ సిబ్బంది అక్కడికి చేరుకుని నిర్మాణాన్ని ఆపివేయించారు. పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు వచ్చి కబ్జాదారులను అక్కడి నుంచి పంపించేశారు. ఈ భూమి విషయం కోర్టులో ఉందని స్థానికులు తెలిపారు.

## వరద ముంపు నివారణకు కాలువల నిర్మాణం

మియాపూర్, ఏప్రిల్ 12: కాలనీలను వరద ముంపు నుంచి కాపాడేందుకు వరద నీటి కాలువల నిర్మాణం చేపడుతున్నట్లు మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ పేర్కొన్నారు. వర్షాకాలంలోగా పనులను పూర్తి చేసి అందుబాటులోకి తీసుకు వస్తామన్నారు. డివిజన్ పరిధిలోని హైటెన్షన్ లైన్‌లో హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ నుంచి సుభాశ్‌చంద్రబోస్‌నగర్ వరకు చేపట్టనున్న వరదనీటి కాలువ నిర్మాణ పనులపై అధికారులు, కాలనీవాసులతో కలిసి కార్పొరేటర్ శనివారం పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. లోతట్టు ప్రాంతాలు వరద ముంపునకు గురికాకుండా వీటిని అవసరమైన ప్రాంతాల్లో నిర్మిస్తున్నామన్నారు.కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ ఏఈ సంతోశ్, సిబ్బంది పాల్గొన్నారు.

# వైభవంగా హనుమాన్ జయంతి

భక్తులతో కిటకిటలాడిన హనుమాన్ దేవాలయాలు



షాద్‌నగర్ పట్టణంలోని చౌడమ్మగుట్ట వీరాంజనేయస్వామి దేవాలయంలో పూజలు చేస్తున్న భక్తులు

షాద్‌నగర్‌టౌన్, ఏప్రిల్ 12: పట్టణంలోని శివ మారుతిగీతా అయ్యప్ప మందిరంలోని అభయాంజనేయస్వామికి పంచామృతాభిషేకం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించినట్లు అర్చకుడు రవిశర్మ తెలిపారు. అదే విధంగా షాద్‌నగర్ మున్సిపాలిటీలోని చౌడమ్మగుట్ట వీరాంజనేయస్వామికి పూజలు చేశారు. పట్టణంలోని శ్రీనగర్‌కాలనీ, శ్రీనివాస్‌కాలనీ, టీచర్స్‌కాలనీ, విజయనగర్‌కాలనీ, సాయిబాబకాలనీ, ఈశ్వర్, అయ్యప్పకాలనీ, ఆర్టీసీకాలనీ, కేశంపేటరోడ్డు, ఫరూఖ్‌నగర్‌లో హనుమాన్ దేవాలయాల్లో హనుమాన్ జయంతిని నిర్వహించినట్లు దేవాలయాల అభివృద్ధి కమిటీ సభ్యులు తెలిపారు.

**మొయినాబాద్ :** మున్సిపాలిటీ పరిధిలోని చిలుకూరు బాలాజీ ఆలయం నుంచి హిమాయత్ నగర్, జేబీఐఈటీ మీదుగా మొయినాబాద్ మున్సిపాలిటీ కేంద్రానికి వీర హనుమాన్ శోభాయాత్రను భజరంగ్ దళ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. చిలుకూరు బాలాజీ ఆలయం వద్ద ఆలయ అర్చకుడు రంగరాజన్ వీర హనుమాన్ శోభాయాత్రను ప్రారంభించారు. మున్సిపాలిటీ కేంద్రానికి చేరుకున్న అనంతరం ఏర్పాటు చేసిన సభలో ముఖ్యఅతిథిగా అంభాత్రయ క్షేత్రం పీఠాధిపతి, ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త ఆదిత్యపరాశ్రీ, చిలుకూరు బాలాజీ ఆలయ అర్చకులు పాల్గొన్నారు. కార్యక్రమంలో భజరంగ్ దళ్ నాయకులు సురేష్‌గౌడ్, రమేష్‌చారి, విజయపాండు, శ్రీధర్, శ్రావణ్, సాయికోటే, నితిన్‌గౌడ్, బిందుకిరణ్, శివకుమార్, శివయాదవ్, భరత్‌యాదవ్, నరేందర్‌రెడ్డి, శ్రీనివాస్, నాయకులు శ్రీరాములు, నర్సింహారెడ్డి, శ్రీకాంత్, గణేశ్, సీతారాంరెడ్డి, మహేశ్, రాజుగౌడ్, మహేష్‌చారి పాల్గొన్నారు.

**మండల కేంద్రంలో శోభాయాత్ర**

కడ్తాల్ : మండల కేంద్రంలోని ఆంజనేయ స్వామి ఆలయంలో డీసీసీబీ డైరెక్టర్ వెంకటేశ్ గుప్తా, భక్త బృందం ఆధ్వర్యంలో పూజలు చేశారు. అనంతరం మండల కేంద్రంలోని ప్రధానవీధుల గుండా హన్‌మాన్ శోభాయాత్రను నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ దశరథ్‌నాయక్, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ వెంకటేశ్ గుప్తా, మాజీ ఉప సర్పంచ్ రామకృష్ణ, బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు వెంకటేశ్, హన్‌మాన్ యూత్ అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి, నాయకులు నరేందర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, మల్లేశ్ గౌడ్, రవీందర్‌రెడ్డి, సాయిప్రభు, అశోక్‌రెడ్డి, కృష్ణ, అంజి, మహేశ్, శ్రీకాంత్, పాండు, సంతోశ్, దేవేందర్‌గౌడ్, తరుణ్, భగీరథ్, నరేశ్, జగదీశ్, రమేశ్‌చారి, శేఖర్ తదితరులు ఉన్నారు.

**అబ్దుల్లాపూర్‌మెట్:** బాటసింగారంలోని ఓల్డ్ హనుమాన్ దేవాలయంలో శనివారం హనుమాన్ జయంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ యువకులు నవీన్, గోపి, శ్రీకాంత్, ప్రశాంత్, సిద్ధు ఉన్నారు.

**ఆమనగల్లు పట్టణంలో**

ఆమనగల్లు : పట్టణంలోని ఆంజనేయ స్వామి దేవాలయంలో ఉదయం 8 గంటలకు గర్భగుడిలో అభిషేకం, 11 గంటలకు ఉత్సహామూర్తి అభిషేకం, యజ్ఞం, వ్రతాలు నిర్వహించారు. కార్యాక్రమంలో రాము, పరమేశ్, ఆంజనేయులు యాదవ్, మల్లేశ్‌తిరుపతి, రమేశ్, మల్లేశ్, కొండల్, రామచంద్రయ్య, కృష్ణ పాల్గొన్నారు.

**యాచారం :** మేడిపల్లిలోని లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో భక్తులు పూజలు చేశారు. ఏవీజీ ఫౌండేషన్ చైర్మన్ గణేశ్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించి ఆంజనేయస్వామి విగ్రహానికి పూజలు చేశారు. నల్లవెల్లి బొగ్గుల గట్టుపై మాజీ సర్పంచ్ రాజు ఆధ్వర్యంలో పూజలు చేశారు. నందివనపర్తి, యాచారం, కుర్మిద్ద, మొగుళ్లవంపు, తాటిపర్తి, చౌదర్‌పల్లి, చింతపట్ల, మాల్ గ్రామాల్లో హనుమాన్ జయంతి వేడుకలను నిర్వహించారు.

**పెద్దఅంబర్‌పేట :** పెద్దఅంబర్‌పేటతోపాటు తట్టి అన్నారంలో పలువురు యువకులు బైక్‌లతో ర్యాలీలు తీశారు. తట్టిఅన్నారంలోని ప్రసన్నాంజనేయస్వామి ఆలయంలో హనుమాన్ టెంపుల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పూజలు చేశారు.

**ఆదిబట్ల :** మున్సిపాలిటీ పరిధిలోని కొంగరకలాన్, ఆదిబట్ల, బొంగుళూరు, మంగల్‌పల్లి, ఎంపీ పటేల్‌గూడ గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో హనుమాన్ విగ్రహాన్ని ఊరేగించారు.

**చింతకుంటపల్లిలో**

కేశంపేట : మండల పరిధిలోని చింతకుంటపల్లి గ్రామంలోని హనుమన్ దేవాలయంలో భక్తులు అభిషకం చేసి పూజలు చేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు ప్రవళిక రమేశ్‌యాదవ్, మల్లేశ్, శ్రీశైలం, నరేశ్, రాజానర్సింహ, రాజేందర్ పాల్గొన్నారు.

**నందిగామ :** మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని చేగూరు, జంగోనిగూడ పృథ్వి కాలనీలోని హనుమాన్ దేవాలయాల్లో శనివారం హనుమాన్ జయంతి వేడుకలు నిర్వహించారు.



పట్టణంలోని ఆంజనేయస్వామి దేవాలయాల్లో శనివారం మాజీ ఎమ్మెల్యే అంజయ్యాయాదవ్, మున్సిపల్ మాజీ చైర్మన్ కొందూటి నరేందర్, మాజీ వైస్ చైర్మన్ ఎంఎస్ నటరాజ్, నాయకులతో కలిసి పూజలు చేశారు.

- షాద్‌నగర్‌టౌన్

## బీఆర్‌ఎస్ పాలనలో సబ్బండ వర్ణాల అభివృద్ధి



సంఘం భవన నిర్మాణ పనులను పరిశీలిస్తున్న మాజీ సర్పంచ్ లక్ష్మీనర్సింహారెడ్డి

కడ్తాల్, ఏప్రిల్ 12: బీఆర్‌ఎస్ పాలనలో సబ్బండ వర్ణాలు అభివృద్ధి సాధించాయని సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీనర్సింహారెడ్డి అన్నారు. మండల కేంద్రంలో దాతల సహకారంతో చేపట్టిన తాపీ మేస్త్రీ సంఘం భవన నిర్మాణ పనులను శనివారం బీఆర్‌ఎస్ నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ సహకారంతో గ్రామంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. పట్టణంలో రూ.25 లక్షలతో చేపట్టిన వివిధ కుల సంఘాల భవన నిర్మాణాలను పూర్తి చేయించామని పేర్కొన్నారు. కార్యక్రమంలో తాపీ మేస్త్రీ సంఘం అధ్యక్షుడు బాలరాజు, సభ్యులు మహేశ్, జంగయ్య, రాములు, నర్సింహ, నాయకులు పాల్గొన్నారు.

## బీఆర్‌ఎస్వీ పోస్టర్ ఆవిష్కరణ



శేరిలింగంపల్లి బీఆర్‌ఎస్వీ పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

కొండాపూర్, ఏప్రిల్ 12 : భారత రాష్ట్ర సమితి పార్టీ రజతోత్సవ సభను విజయవంతం చేద్దామని శేరిలింగంపల్లి బీఆర్‌ఎస్ యువ నాయకుడు రవీందర్ యాదవ్ పిలుపునిచ్చారు. శనివారం ఆయన కార్యాలయంలో బీఆర్‌ఎస్వి శేర్లింగంపల్లి పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఈనెల 27న వరంగల్లోని ఎల్కాతుర్తి వద్ద భారీ ఎత్తున నిర్వహిస్తున్న బీఆర్ ఎస్ పార్టీ ఆవిర్భావ రజతోత్సవ సభను విజయవంతం చేద్దామని, నియోజకవర్గం నుంచి పెద్దఎత్తున తరలి రావాల్సిందిగా పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రజల కాంగ్రెస్ పాలనతో విరక్తి చెందారని, గులాబీ జెండా..అండగా నిలుస్తుందన్నారు. రజతోత్సవ వేడుకలే విజయోత్సవ వేడుకల్లాగా ప్రజలు స్వచ్ఛందంగా వచ్చేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో యువజన నాయకులు గణేశ్ రెడ్డి, విద్యార్థి నాయకులు రాజు యాములవలస, రాజు, ముజీబ్, కోటి, రమణ, రోహిత్, జస్వంత్, తాతాజీ, భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.


## కల్యాణ తలంబ్రాల పంపిణీ



ముత్యాల తలంబ్రాల ప్యాకెట్లను భక్తుడికి అందజేస్తున్న టీజీఎస్‌ఆర్టీసీ వీబీవో

చేవెళ్లటౌన్, ఏప్రిల్ 12 : భద్రాచలంలో సీతారాముల కల్యాణ తలంబ్రాలను టీజీఎస్‌ఆర్‌టీసీ మెహదీపట్నం డిపోలో ముందుగా బుకింగ్ చేసుకున్న భక్తులకు శనివారం చేవెళ్ల మండల కేంద్రంలోని భక్తులకు వారు ఉన్న చోటుకే వెళ్లి స్వామి వారి ముత్యాల తలంబ్రాల ప్యాకెట్లను టీజీఎస్‌ఆర్‌టీసీ వారు అందజేశారు. ఈ కార్యక్రమంలో వీబీవో రవీందర్, బాల్‌రాజ్ ఉన్నారు.

## బార్ అసోసియేషన్ అధ్యక్షుడికి సన్మానం



షాద్‌నగర్‌టౌన్, ఏప్రిల్ 12 : షాద్‌నగర్ న్యాయవాద బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎన్నికైన వేణుగోపాల్‌రావును శనివారం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ప్రతాప్‌రెడ్డి శాలువాతో సన్మానించి అభినందించారు. అదే విధంగా బార్ అసోసియేషన్ సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. చట్టాలపై ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించే విధంగా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో న్యాయవాదులు, నాయకులు పాల్గొన్నారు.

## పాఠశాలకు ల్యాప్ టాప్‌ల అందజేత



మొయినాబాద్, ఏప్రిల్ 12 : మొయినాబాద్ మండల పరిధిలోని శ్రీరాంనగర్ గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలకు యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ ఆకృతి ప్రాజెక్టు ఆధ్వర్యంలో 6 ల్యాప్ టాప్‌లు స్వచ్ఛందంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్‌పర్సన్ వినోద, యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ డీసీఎంఎస్ అస్మా ఇన్‌చార్జి సయ్యద్ ఆరిఫ్‌వుద్దీన్, రాజేశ్, ప్రధానోపాధ్యాయుడు జంగయ్య, ఉపాధ్యాయులు సుజాత, స్వర్ణలత, రవి, శ్రీలత పాల్గొన్నారు.